

ఫిర్యాదులను స్వీకరిస్తున్న చిన్నారెడ్డి

ప్రజావాణికి 337 ఫిర్యాదులు

బేగంపేట, మార్చి 11(ఆంధ్రజ్యోతి): ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణిలో 337 దరఖాస్తులు అందాయి. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు 60, విద్యుత్ శాఖకు 43, రెవెన్యూకు 39, ఇందిరమ్మ ఇళ్ల కోసం 129, ఇతర శాఖలకు సంబంధించి 66 అర్జీలు అందినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. ప్రజావాణి ఇన్‌చార్జి, ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పలు సమస్యలను అప్పటికప్పుడు పరిష్కరించారు.



మౌలానా ఇర్ఫాన్ సాహెబ్ ఖాస్మిని సన్మానించిన మసీదు కమిటీ సభ్యులు

ఘనంగా తక్ మిల్ ఎ ఖురాన్

బోరబండ, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): ఎస్పీఆర్ హిల్స్ ప్రతిభానగర్ దివ్యాంగుల కాలనీ అబ్దుల్లా ఇబ్నె మఖ్తూమ్ మసీదులో రంజాన్ మాసం తొలి పదిరోజుల తక్ మిల్ ఎ ఖురాన్ కార్యక్రమాన్ని సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పవిత్ర ఖురాన్ గ్రంథంలోని మొత్తం 30 పర్వాలను తరావీలో భాగంగా నమాజ్ రూపంలో భక్తులకు పదిరోజుల్లో వినిపించిన మౌలానా ఇర్ఫాన్ సాహెబ్ ఖాస్మిని మసీదు కమిటీ సభ్యులు సన్మానించి పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షుడు యాదుల్లా సాహెబ్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ వాజీద్, ఉపాధ్యక్షుడు నజీర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ స్తంభానికి చుట్టిన కేబుల్ వైర్లను చూపిస్తున్న సీపీఎం నాయకులు

యాదగిరినగర్ బస్తీ సమస్యలను పరిష్కరించాలి

వెంగళరావునగర్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని యాదగిరినగర్ బస్తీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం జూబ్లీహిల్స్ జోన్ కమిటీ కన్వీనర్ ఆర్.అశోక్ కోరారు. ప్రజా సమస్యలపై మంగళవారం పార్టీ నాయకులతో కలిసి ఆయన బస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీ వాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. యూసఫ్‌గూడ చెక్‌పోస్ట్ నుంచి యాదగిరినగర్ బస్తీకి వెళ్లే ప్రధాన రహదారిలో వీధి స్తంభాలకు ఉన్న కేబుల్ వైర్లను తొలగించాలని, వెలగని వీధి దీపాలకు మరమ్మతులు చేయాలని అధికారులను కోరారు. కలుషిత నీరు సరఫరా అవుతుందని, తక్కువ ప్రెజర్‌తో నీళ్లు వస్తున్నాయని, దోమల బెడద తీవ్రంగా ఉందని, పక్కనే డంపింగ్ యార్డ్ ఉండడంతో తీవ్ర దుర్వాసన వస్తోందని స్థానికులు ఫిర్యాదు చేశారు. బస్తీ దవాఖానా, అంగన్వాడీ కేంద్రానికి తాగునీటి నల్లా కనెక్షన్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. సమస్యలను పరిష్కరించకుంటే బస్తీ ప్రజలతో కలిసి పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జోన్ కమిటీ సభ్యులు వై.యాదగిరి, ఎన్‌వీ పాపారావు, జి.భిక్షపతి, జె.స్వామి తదితరులు పాల్గొన్నారు.



ప్రదర్శనలో వస్త్రాలను పరిశీలిస్తున్న సందర్శకులు

ఆకట్టుకుంటున్న 'ఇండియన్ సిల్క్ గ్యాలరీ'

బంజారాహిల్స్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో పేరిట వస్త్ర ప్రదర్శనను ప్రారంభించారు. మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, భాగల్‌పూర్, కాంతావర్క్, హ్యాండ్ బ్లాక్, ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారి, బెంగాల్ కాటన్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనర్ జాకెట్‌లు, లక్నోచికాన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్ గోల్డ్ జువెలరీ వంటివి మహిళలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. దేశ వ్యాప్తంగా 14 నగరాలకు చెందిన చేనేత కారులు తమ ఉత్పత్తులను 70కి పైగా స్టాల్స్‌లో పెట్టి వినియోగదారులకు అందుబాటులో ఉంచారు. ప్రవేశం ఉచితమని, ఈ నెల 16 వరకు ప్రదర్శన కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.



ఆందోళన చేస్తున్న రైతులు

ఆర్ఆర్ఆర్ భూ సేకరణలో అన్యాయం జరిగిందంటూ రైతుల ఆందోళన

బంజారాహిల్స్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): రీజనల్ రింగ్ రోడ్డు (త్రిబుల్ ఆర్) భూ సేకరణలో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 2లోని నేషనల్ హైవే అథారిటీ కార్యాలయం వద్ద మంగళవారం భూ నిర్వాసిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. భూ సేకరణ 20 శాతం కూడా పూర్తి కాకముందే టెండర్లు పిలవడం ఎంత వరకు సమంజసమని రైతులు ప్రశ్నించారు. ఎకరానికి 5-7 కోట్ల రూపాయల విలువ చేసే భూములు పోతున్నాయని, తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

మా దరఖాస్తులు ఏమయ్యాయో?

- అయోమయంలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారులు
- ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చక్కర్లు
- తిరస్కరణకు గురవుతున్న పలువురి దరఖాస్తులు
- వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలంటున్న అధికారులు

బంజారాహిల్స్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): ఫిలింనగర్‌లోని ఓ బస్తీలో నివసించే మహిళ కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటుంది. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఆమె పలుమార్లు దరఖాస్తు చేసుకుంది. అయితే తనకు ఇల్లు వస్తుందో లేదో తెలుసుకునేందుకు రెవెన్యూ, జీహెచ్‌ఎంసీ అధికారుల చుట్టూ తిరిగింది. చివరకు వెబ్‌సైట్ ద్వారా తనకు ఎదురయిన సమస్యను ఫిర్యాదు చేసింది. వారం రోజుల్లో అధికారులు రీ సర్వే చేశారు. ఎల్లారెడ్డిగూడకు చెందిన ఓ కుటుంబం ఇందిరమ్మ ఇంటి కోసం స్థానిక నాయకులకు దరఖాస్తు అందజేసింది. ఆ దరఖాస్తు అధికారులకు చేరిందో లేదో తెలియక పనులు మానుకొని జీహెచ్‌ఎంసీ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. చివరకు వెబ్‌సైట్‌లో పరిశీలించగా దరఖాస్తు తిరస్కరణకు గురైందని తెలిసింది. దీనిపై ఫిర్యాదు చేయగా దరఖాస్తుకు కావాల్సిన మరి కొన్ని పత్రాలను అధికారులు తీసుకున్నారు. ఇలా రెండు కుటుంబాలే కాదు. చాలా మందికి అనేక అనుమానాలు ఉన్నాయి. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నామని.. ఇల్లు వస్తుందా లేదా అనే సందిగ్ధత చాలామంది దరఖాస్తుదారుల్లో ఉంది.

ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ పరిధిలో భారీగా దరఖాస్తులు



నగరంలో ఈ రెండు నియోజకవర్గాల నుంచి భారీ సంఖ్యలో దరఖాస్తులు జీహెచ్‌ఎంసీ కార్యాలయాలకు చేరాయి. ఓటర్లు, జనాభా అధికంగా ఉండటంతో పాటు పేదలు ఎక్కువగా ఉన్న బస్తీలు ఖైరతాబాద్, జూబ్లీహిల్స్‌లో అధికంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో డివిజన్‌ల వారీగా ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులను తీసుకున్నారు. అయితే చాలా చోట్ల సర్వే నిర్వహించలేదనే ఫిర్యాదులు అందుతున్నాయి. అంతే కాకుండా కొన్ని దరఖాస్తులను అధికారులు పక్కన పడేసి ఉంటారనే అనుమానాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రతి నిత్యం వందలాది మంది జీహెచ్‌ఎంసీ కార్యాలయాలకు విచారణ నిమిత్తం వెళ్తున్నారు. అక్కడ సమాధానం ఇచ్చే వారు లేకపోవడంతో రాజకీయ నాయకులను కలుస్తున్నారు. ఇక మీదట ఇలాంటి ఇబ్బందులు లేకుండా ఫిర్యాదులు వెబ్‌సైట్‌లో చేయవచ్చని అధికారులు చెబుతున్నారు.

ప్రజాపాలనలో దరఖాస్తుల స్వీకరణ

ఇందిరమ్మ ఇళ్ల కోసం ఏడాది క్రితం ప్రజాపాలనలో దరఖాస్తులు స్వీకరించగా సర్వే నిర్వహించి లబ్ధిదారులను గుర్తించారు. అయితే జాబితాలో పేర్లు లేని వారి కోసం మళ్లీ దరఖాస్తులు తీసుకుంటున్నారు. సర్వే సమయంలో పలువురు దరఖాస్తుదారులు అందుబాటులో లేకపోవడంతో సిబ్బంది ఏ విధంగా నమోదు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో తమ దరఖాస్తు పరిస్థితి ఏంటో అనే సమాచారం తెలియక చాలా మంది ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. జీహెచ్‌ఎంసీ కార్యాలయానికి, తహసీల్దార్ కార్యాలయంతో పాటు ప్రజావాణిలో పెద్ద ఎత్తున దరఖాస్తులు అందజేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం దరఖాస్తు స్థితి తెలుసుకునేందుకు సర్వే నిర్వహణపై ఫిర్యాదులకు అవకాశం కల్పించారు. ఖైరతాబాద్ నియోజకవర్గం పరిధిలోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, వెంకటేశ్వరకాలనీ, సోమాజిగూడ, ఖైరతాబాద్, హిమాయత్ నగర్ డివిజన్లు, జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని షేక్‌పేట, యూసుఫ్‌గూడ, రహమత్ నగర్, వెంగళరావు నగర్, బోరబండ, ఎర్రగడ్డ డివిజన్ల పరిధిలో సర్వే నిర్వహణపై ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు. సర్వేపై సందేహాలు ఉంటే ప్రజలు అధికారులకు ఫిర్యాదు చేసేందుకు ఈ అవకాశం కల్పించారు. దీంతో ఈ రెండు నియోజకవర్గాల పరిధిలో ప్రతిరోజూ 130కి పైగా ఫిర్యాదులు అందుతున్నాయి. వాటికి సమాధానం చెప్పేందుకు అధికారులు ఆన్ లైన్లో జాబితా రూపొందిస్తున్నారు.



నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలు, నగదు, మొబైల్స్

పనిచేస్తున్న ఇంట్లో చోరీ

- నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు

బంజారాహిల్స్, మార్చి 10(ఆంధ్రజ్యోతి): పనిచేస్తున్న ఇంట్లో బంగారు ఆభరణాలు, నగదు చోరీ చేసిన మహిళలను జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. రోడ్ నంబర్ 22లో నివసించే జీపీఆర్ సంస్థ ఎండీ రాజశేఖర్ ఇంట్లో గతవారం 35 లక్షల రూపాయల విలువ చేసే బంగారు ఆభరణాలు, నగదు చోరీకి గురయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఇంట్లోకి బయట వ్యక్తులు వచ్చినట్టు ఎక్కడా ఆధారాలు లభించలేదు. దీంతో ఇంట్లో పనిచేస్తున్న వారిపై నిఘా పెట్టారు. వారి ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండడంతో అదుపులోకి తీసుకున్నారు. ఇంట్లో పనిచేసే అనంతపూర్‌కు చెందిన షేక్ హసీనా, కర్నూలుకు చెందిన షేక్ వహీదా, ఈస్ట్ గోదావరికి చెందిన ఎల్ అనూష చోరీ చేసినట్లు ఒప్పుకున్నారు. చోరీ చేసిన నగలు, నగదును అనూష సన్నిహితురాలు ఆదిలక్ష్మి వద్ద భద్రపరిచారు. నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు నగలుతో పాటు రూ.4.5 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించారు.

ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం

- కాంగ్రెస్ నాయకురాలు కోట నీలిమ



సమావేశంలో పాల్గొన్న కోట నీలిమ, విశాల్ సుధాం తదితరులు

బేగంపేట, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): ప్రతి వీధిలో లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు ఓల్డ్ కస్టమ్స్ బస్తీలోని కబరస్తాన్‌లో హైమాస్ట్ లైట్లు, బోరింగ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డా. కోట నీలిమ తెలిపారు. మంగళవారం బేగంపేట డివిజన్‌లోని పాటిగడ్డలో విశాల్ సుధాం ఆధ్వర్యంలో జరిగిన పార్టీ ప్రగతి సమీక్ష సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల సమస్యలను ఆమె దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. వేసవిలో నీటి కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎక్కడ తాగునీటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. బస్తీల్లో మరమ్మతులకు గురైన హ్యాండ్ బోర్‌లను రిపేరు చేయిస్తామని ఆమె పేర్కొన్నారు. ఓల్డ్ కస్టమ్స్ బస్తీ సమీపంలో ఉన్న కబరస్తాన్‌లో హైమాస్ట్ లైట్లు కావాలని పలువురు ఆమెను కోరడంతో వెంటనే ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు సలీంఖాన్, హనిఫ్‌ఖాన్, అభిషేక్, బబ్లూ, నవాజ్ పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న కార్పొరేటర్

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

బోరబండ మార్చి 11, (ఆంధ్రజ్యోతి): రహ్మత్‌నగర్ డివిజన్‌కు చెందిన పలువురు లబ్ధిదారులకు రూ. 2.27 లక్షల విలువ చేసే సీఎం సహాయనిధి చెక్కులను కార్పొరేటర్ సీఎన్ రెడ్డి మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. శ్రీమన్నారాయణ, హబీబున్నిసా, నసీర్ ఖాన్, ఫిర్దోజ్ తరణుమ్‌లకు ఆయన చెక్కులు అందజేశారు. పేదల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ భరోసా ఇస్తుందని ఈ సందర్భంగా కార్పొరేటర్ పేర్కొన్నారు.

గంజాయి అమ్ముతున్నావని బెదిరించి నగదు, మొబైల్ అపహరణ

బంజారాహిల్స్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): గంజాయి అమ్ముతున్నావా అంటూ బెదిరించి కూలి పని చేసుకునే యువకుడిని దోపిడీ చేశారు. బషీర్‌బాగ్‌కు చెందిన జరపుల జనార్దన్ అడ్డా కూలీ. ఈ నెల 10వ తేదీన తన మేస్త్రీతో కలిసి జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 36లో రాళ్లను దించేందుకు వచ్చాడు. అర్ధరాత్రి వరకు పనిచేశారు. జనార్ధన్ సమీపంలో ఉన్న టీ స్టాల్ వద్దకు వెళ్లి టీ తాగుతూ కూర్చున్నాడు. కొద్ది సేపటికి ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు అక్కడకు వచ్చి గంజాయి అమ్ముతున్నావు కదా అంటూ జనార్ధన్‌ను బెదిరించారు. అతడిని కొద్ది దూరం పాటు తీసుకువెళ్లి దాడి చేశారు. జేబులో ఉన్న 1200 రూపాయల నగదు, సెల్‌ఫోన్, కొన్ని కాగితాలు తీసుకున్నారు. ఎవరికైనా చెప్తే చంపేస్తామని బెదిరించి అక్కడి నుంచి పారిపోయారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అంగన్వాడీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి



క్రాంతి వెస్లీకి వినతిపత్రం ఇస్తున్న అంగన్వాడీ టీచర్, హెల్పర్ అసోసియేషన్ ప్రతినిధులు

పంజాగుట్ట, మార్చి 11(ఆంధ్రజ్యోతి): అంగన్వాడీ టీచర్లు, సహాయకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్ వేతనాలను చెల్లించాలని అంగన్వాడీ టీచర్, హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం యూసుఫ్‌గూడ ప్రధాన రహదారిలోని రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో డైరెక్టర్ క్రాంతి వెస్లీని కలిసి అసోసియేషన్ సభ్యులు వినతి పత్రం అందజేశారు. 12 నెలల వేతనం ఏరియర్స్ చెల్లించాల్సి ఉందని, ఒంటి పూట బడులు ప్రారంభం కానున్న నేపథ్యంలో అంగన్వాడీ కేంద్రాలకు సైతం ఈ అవకాశాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అద్దె బకాయిలు చెల్లించాలని, ఆరోగ్య లక్ష్మి బిల్స్, ఈవెంట్స్ బిల్స్ ఇవ్వాలని, 5జి సెల్ ఫోన్లు అందించాలని కోరారు. తమ డిమాండ్లపై డైరెక్టర్ క్రాంతి వెస్లీ సానుకూలంగా స్పందించారని, మార్చి నెల నుంచి పెరిగిన వేతనం చెల్లిస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి చెరుకూరి సీతామహాలక్ష్మి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.నర్సింహారావు, అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నరాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలను సహించం



ఆపరేషన్ రోప్‌లో భాగంగా పంజాగుట్ట నుంచి అమీర్‌పేట వరకు ఉన్న ఫుట్‌పాత్ వ్యాపారాలను తొలగిస్తున్న పశ్చిమ మండల ట్రాఫిక్ ఏసీపీ కట్టా హరిప్రసాద్

- బంజారాహిల్స్, మార్చి 10 (ఆంధ్రజ్యోతి)

నేడు దివ్యాంగులు, వృద్ధులకు ఉచితంగా పరికరాల పంపిణీ

పంజాగుట్ట, మార్చి 11(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం, హైదరాబాద్ జిల్లా దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ, ఆర్టిఫీషియల్ లింబ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(అలింకో) ఆధ్వర్యంలో ఈ నెల 12న ఉచితంగా పరికరాలను అందజేయనున్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో ఖైరతాబాద్ ప్రేమ్‌నగర్‌లోని అంబేడ్కర్ భవన్‌లో ట్రై సైకిళ్లు, చేతి కర్రలు, ఆర్టిఫీషియల్ కాళ్లు, చేతులు పంపిణీ చేస్తారు. అవసరమైన వారు తెల్ల రేషన్ కార్డు, తహసీల్దార్ జారీ చేసిన ఆదాయ ధ్రువీకరణ పత్రం, ప్రభుత్వం జారీ చేసిన దివ్యాంగుల సర్టిఫికెట్, ఆధార్ కార్డు తీసుకురావాలని దివ్యాంగుల శాఖ అధికారి పవన్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.



ట్రోఫీతో కార్తీక్

టెన్నిస్ విజేత కార్తీక్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ సెంటర్ (జేఐసీ), హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ అసోసియేషన్ (హెచ్‌ఓటీఏ) సంయుక్తంగా నిర్వహించిన జాతీయ స్థాయి టోర్నమెంట్‌లో కలిదిండి కార్తీక్ రాజు సింగిల్స్ టైటిల్ సాధించాడు. మంగళవారం జైఐసీలో జరిగిన 30 ప్లస్ ఫైనల్‌లో కార్తీక్ రాజు 10-6తో సూర్య పవన్‌పై విజయం సాధించాడు. 30 ప్లస్ డబుల్స్‌లో కార్తీక్ రాజు-పవన్ జోడీ రన్నరప్ టైటిల్‌తో సరిపెట్టుకుంది. ఫైనల్‌లో కార్తీక్-పవన్ జోడీ 5-10తో సిద్ధార్థ్-తేజస్విని రావు ద్వయం చేతిలో ఓడింది. మాజీ ఎంపీ దగ్గుబాటి వెంకటేశ్వరరావు వీరికి ట్రోఫీలు ప్రదానం చేశారు.

చోరీకి గురైన విగ్రహాలు లభ్యం



కేసు వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ వెంకటరమణ

అమీర్‌పేట, మార్చి 11(ఆంధ్రజ్యోతి): అరిష్టాలను అరికట్టేందుకే ఆది దంపతుల విగ్రహాలను ఎత్తుకెళ్లామని వినాయక ఆలయంలో చోరీకి పాల్పడిన నిందితులు పేర్కొన్నారు. గడిచిన రెండేళ్లలో తల్లిదండ్రులతో పాటు ఇద్దరు సోదరులు మృతిచెందడంతో తమ ఇంటికి కీడు జరుగుతుందని భావించిన స్వర్ణలత నిత్యం పూజలందుకునే ఆది దేవుళ్లను ఇంట్లో పెట్టుకుంటే అరిష్టాలు తొలగిపోతాయని భావించింది. దీంతో గురుమూర్తినగర్‌లోని వినాయక ఆలయ ఆవరణలోని శివపార్వతుల పంచలోహ విగ్రహాలను చోరీ చేసింది. ఈ కేసును ఎస్ఆర్‌నగర్ పోలీసులు 48 గంటల్లో ఛేదించారు. ఎస్ఆర్‌నగర్ ఏసీపీ వెంకటరమణ, ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, డీఐ గోపాల్ తెలిపిన వివారల మేరకు.. ఈ నెల 8న ఉదయం భక్తుల రూపంలో ఆలయానికి వచ్చిన బంజారాహిల్స్ ఎన్‌బీటీ నగర్‌కు చెందిన స్వర్ణలత(29), పావని(26) అర్చకుడు నవీన్‌కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలను అందజేస్తున్న సమయంలో తమ వెంట తెచ్చుకున్న సంచిలో విగ్రహాలను వేసుకుని అక్కడి నుంచి ఉడాయించారు. కాసేపటి తర్వాత గర్భగుడిలోకి వెళ్లిన అర్చకుడికి విగ్రహాలు కనిపించలేదు. ఈ విషయాన్ని ఆలయ ఈవో నరేందర్ రెడ్డికి చెప్పగా ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీ టీవీ ఫుటేజీల్లో లభ్యమైన వీడియో ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి వారి నుంచి విగ్రహాలను స్వాధీనం చేసుకున్నారు. వీరికి గతంలో ఎలాంటి నేర చరిత్ర లేదని ఏసీపీ వెంకటరమణ వెల్లడించారు. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ చూపిన పోలీసులను ఈ సందర్భంగా ఏసీపీ వెంకటరమణ అభినందించారు.

సమ్మర్ ఎఫెక్ట్.. ఆలయం ఎదుట షామియానా



ఉజ్జయినీ మహాకాళి ఆలయ ముఖద్వారం ఎదుట ఏర్పాటు చేసిన షామియానా

సికింద్రాబాద్, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): మార్చి నెలలోనే భానుడు భగ భగ మండుతున్నాడు. పగటి ఉష్ణోగ్రతలు క్రమేణా పెరుగుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సూర్యుడి ప్రతాపం నుంచి రక్షణకు రకరకాల జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే సికింద్రాబాద్‌లోని శ్రీఉజ్జయనీ మహాకాళి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆలయ ముఖద్వారం ఎదుట షామియానాలు ఏర్పాటు చేశారు. ఆలయంలోకి ప్రవేశించే సమయంలో, బయటకు వచ్చిన వెంటనే కొద్దిసేపు ఎండలో నిలబడకతప్పదు కాబట్టి, ఆలయ అధికారులు చేసిన ఈ ఏర్పాటు పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

పీఎం విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



విశ్వకర్మ పథకం నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సుచిత్ర శ్రీకాంత్

రాంగోపాల్‌పేట్, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకాన్ని సాంప్రదాయ వృత్తుల వారు సద్వినియోగం చేసుకోవాలని రాంగోపాల్‌పేట్ కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ సూచించారు. మంగళవారం డివిజన్ పరిధిలోని పాన్‌బజార్‌లో గల వార్డ్ డెవలప్మెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం నమోదు కార్యక్రమాన్ని కార్పొరేటర్ చీర సుచిత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వర్ణకారులు, క్షురకులు, ధర్జీలు, వడ్రంగులు, కమ్మరులు, తదితర 18 కుల వృత్తుల వారు ఈ పథకంలో తమ పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చీర శ్రీకాంత్ మాట్లాడుతూ 2023 సెప్టెంబర్ 17న ప్రధాని నరేంద్రమోదీ ఈ పథకాన్ని ప్రారంభించారని, పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన ఈ పథకం 2028 వరకు అమలులో ఉంటుందన్నారు. ఆయా కులవృత్తుల వారికి వారి వారి నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి ముందుగా 15 రోజుల పాటు శిక్షణ ఇస్తారని, శిక్షణ జరిగినన్ని రోజులు రోజుకు రూ.500 స్టైఫండ్ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ అనంతరం వారు తమ కులవృత్తులను అభివృద్ధి చేసుకునేందుకు లోన్లను కూడా ఇప్పించడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధికార ప్రతినిధి భైరిషెట్టి అశ్విని, జిల్లా లింగ్విస్టిక్ మైనారిటీ మోర్చా, కోకన్వీనర్ నితీష్ బోలే, అధ్యక్షుడు ఆకుల ప్రతాప్, ఉపాధ్యక్షుడు చీర శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఆనంద్ వ్యాస్, ఉపాధ్యక్షులు సాగర్, మహిళా మోర్చా డివిజన్ అధ్యక్షురాలు స్వప్న, కోమల్ శర్మ, ఓబీసీ మోర్చా డివిజన్ ఉపాధ్యక్షులు చీర శ్రీనివాస్. శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నేతలు మదన్, ఏనుగుల సందీప్, గోపీ కిషన్, నరేంద్ర పాల్, ధనరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన



బీపీ చెక్ చేస్తున్న వైద్య సిబ్బంది

చిలకలగూడ, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): మెట్టుగూడ అయ్యప్ప ఆలయం కమిటీ హాల్‌లో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలతోపాటు కంటి, దంత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, కళ్లజోళ్లు సూచించారు. డాక్టర్. సుజిత మాట్లాడుతూ వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహిస్తే రోగం గుర్తించి నివారించటానికి దోహదం చేస్తాయని తెలిపారు. ఈ కర్యాక్రమంలో ఆలయ ప్రతినిధి సునీల్, డాక్టర్లు సంహిత, అప్సర, రోహిత్‌కమార్ పాల్గొన్నారు.

● సన్మానం



తుకారాంగేట్‌లోని 150 ఏళ్ల చరిత్రాత్మకమైన పహాడి హనుమాన్ ఆలయ ప్రాంగణంలో నూతన నిర్మాణ పనులకు ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు వచ్చిన ఆదిత్య కన్‌స్ట్రక్షన్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్‌రావును మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మేకల లక్ష్మణ ప్రసాద్, ముఖ్య సలహాదారుడు ఆదం భరత్ కుమార్, సభ్యులు విష్ణు, విఠల్, లలిత్ కుమార్, మూర్తి, సంతోష్ పాల్గొన్నారు.

\- అడ్డగుట్ట, మార్చి 11(ఆంధ్రజ్యోతి)

సెంట్రింగ్ కార్మికుడి అత్యక్రియలకు ఆర్థిక సాయం

● పాడెమోసిన కాంగ్రెస్ సేవాదళ్ బృందం



పాడెమోస్తున్న కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ బృందం

అడ్డగుట్ట, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): తుకారాంగేట్‌లోని ఓ నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి సెంట్రింగ్ పనిచేస్తూ భవనంపై నుంచి కింద పడడంతో బలమైన గాయాలై మృతిచెందాడు. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేంద్ర, కార్యదర్శి సంగీత, రామలీల ఆధ్వర్యంలో మహిళా నాయకులు ఆర్థిక సాయం చేసి, ఇంటి నుంచి మారేడుపల్లి శ్మశానవాటిక వరకు పాడెమోశారు.



అడ్డగుట్ట చౌరస్తా నుంచి పాలబూత్‌కు వెళ్లే దారిలో ఉదయం 9గంటల సమయంలో ట్రాఫిక్ జామైన దృశ్యం



రోడ్డు దాటాలంటే భయం భయం

- ట్రాఫిక్ జాం.. భారీ వాహనాలతో బెంబేలు
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, దుకాణాదారులు
- స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని స్థానికుల విజ్ఞప్తి

అడ్డగుట్ట, మార్చి 11(ఆంధ్రజ్యోతి): తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అడ్డగుట్ట గంగాజమున హోటల్ పక్కనే ఉన్న పాలబూత్ వద్ద నుంచి దాదాపు ఆరు పాఠశాలకు వెళ్లే విద్యార్థులు రాకపోకలు సాగిస్తారు. ఉదయం 7.30 గంటల నుంచి 8.30 గంటల సమయంలో స్కూలుకు వెళ్లే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, దుకాణాదారులు రోడ్డు దాటాలంటే భయాందోళనకు గురవుతున్నారు. స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం, భారీ వాహనాల రాకపోకలు, ట్రాఫిక్ జాం సమస్యలతో వారు ఇబ్బందులు పడుతున్నారు. స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని పలుమార్లు జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల క్రితం రోడ్డు దాటుతున్న ఓ విద్యార్థి బైకు ఢీకొని తీవ్ర గాయాలపాలయ్యాడు. నాలుగురోజుల క్రితం సంతోష్ అనే విద్యార్థి కూడా కారు ఢీకొని గాయాలపాలయ్యాడు. ఇలా ప్రతిరోజూ ఏదో ఒక సంఘటన జరుగుతున్నా ట్రాఫిక్ పోలీసులు ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదు. తుకారాంగేట్ ఆర్‌యూబీ ప్రారంభమైనప్పటి నుంచి వేల వాహనాలు అడ్డగుట్ట మీదుగా రాకపోకలు సాగిస్తున్నాయి. తుకారాంగేట్‌లో వారంతపు సంతతో పాటు దుకాణాల ముందు అక్రమ పార్కింగ్ వల్ల అడ్డగుట్టలో ఉదయం, సాయంత్రం వేళలో గంటల కొద్దీ ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవడంతో పాటు పాలబూత్ వద్ద స్పీడ్ బ్రేకర్లు వేయాలని స్థానికులు కోరుతున్నారు.



అడ్డగుట్ట పాలబూత్ వద్ద ప్రమాదకరంగా మారిన రోడ్డు

స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయండి



అడ్డగుట్టలో ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోయింది. ఇక్కడ ప్రధాన కూడళ్ల వద్ద స్పీడ్ బ్రేకర్లు వేయాలి. ఉదయం 9 గంటలలోపు పాఠశాలకు వెళ్లే విద్యార్థులు రోడ్డుదాటుతున్న సమయంలో ప్రమాదాలకు గురవుతున్నారు.

\- బక్కూరి నర్సింగ్‌రావు, బీఎస్పీ నాయకుడు, తుకారాంగేట్

అడ్డగుట్ట చౌరస్తాలో ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను..



అడ్డగుట్ట పాలబూత నుంచి రోడ్డుకు రెండు వైపులా పాఠశాలు ఉన్నాయి. దీంతో ఉదయం, సాయంత్రం వేళ వందలాదిమంది విద్యార్థులు రోడ్డు దాటుతున్నారు. ఈ సందర్భంలో కొందరు ప్రమాదాలకు గురవుతున్నారు. పాలబూత్ వద్ద, సంతోష్ స్వీట్ హౌజ్ వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తే ప్రమదాలు తగ్గుముఖం పడుతాయి. స్పీడ్ బ్రేకర్లు వేసేందుకు జీహెచ్ఎంసీ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి. అడ్డగుట్ట చౌరస్తాలో ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను ఉదయం 2 గంటలు, సాయ్రంతం 3 గంటల బందోబస్తు డ్యూటీ వేస్తే బాగుంటుంది.

\- రామలీల, కాంగ్రెస్ నాయకురాలు, తుకారాంగేట్

నేడు దివ్యాంగులు, వృద్ధులకు ఉచితంగా పరికరాల పంపిణీ

పంజాగుట్ట, మార్చి 11(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం, హైదరాబాద్ జిల్లా దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ, ఆర్టిఫీషియల్ లింబ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఆలింకో) ఆధ్వర్యంలో ఈనెల 12న ఉచితంగా పరికరాలను అందజేయనున్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో ఖైరతాబాద్ ప్రేమ్‌నగర్‌లోని అంబేడ్కర్ భవన్‌లో ట్రై సైకిళ్లు, చేతి కర్రలు, ఆర్టిఫీషియల్ కాళ్లు, చేతులు పంపిణీ చేస్తారు. అవసరమైన వారు తెల్లరేషన్ కార్డు, తహసీల్దార్ జారీ చేసిన ఆదాయ ధ్రువీకరణ పత్రం, ప్రభుత్వం జారీ చేసిన దివ్యాంగుల సర్టిఫికెట్, ఆధార్ కార్డు తీసుకురావాలని దివ్యాంగుల శాఖ అధికారి పవన్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

గంజాయి అమ్ముతున్నావని బెదిరించి నగదు, మొబైల్ అపహరణ

బంజారాహిల్స్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): గంజాయి అమ్ముతున్నావా అంటూ బెదిరించి కూలి పని చేసుకునే యువకుడిని దోపిడీ చేశారు. బషీర్‌బాగ్‌కు చెందిన జరపుల జనార్దన్ అడ్డా కూలీ. ఈనెల 10న తన మేస్త్రీతో కలిసి జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 36లో రాళ్లను దించేందుకు వచ్చాడు. అర్ధరాత్రి వరకు పనిచేశారు. జనార్దన్ సమీపంలో ఉన్న టీ స్టాల్ వద్దకు వెళ్లి టీ తాగుతూ కూర్చున్నాడు. కొద్ది సేపటికి ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు అక్కడికి వచ్చి గంజాయి అమ్ముతున్నావు కదా అంటూ జనార్దన్‌ను బెదిరించారు. అతడిని కొద్ది దూరం పాటు తీసుకువెళ్లి దాడి చేశారు. జేబులో ఉన్న 1200 రూపాయల నగదు, సెల్‌ఫోన్, కొన్ని కాగితాలు తీసుకున్నారు. ఎవరికైనా చెప్తే చంపేస్తామని బెదిరించి అక్కడి నుంచి పారిపోయారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళల విద్యతోనే దేశాభివృద్ధి

దక్షిణమధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్



సమావేశంలో పాల్గొన్న జీఎం అరుణ్‌కుమార్ జైన్, శంకర్‌రావు, తదితరులు

చిలకలగూడ, మార్చి 11(ఆంధ్రజ్యోతి): మహిళల విద్యతోనే సమాజం, దేశం అభివృద్ధి చెందుతుందని దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ అన్నారు. దక్షిణ మధ్యరైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ రైల్ నిలయం ఆడిటోరియంలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అరుణ్‌కుమార్ జైన్ హాజరై ప్రసంగించారు. కుటుంబాలలో సభ్యుల మధ్య లింగవివక్ష చూపొద్దని, కూతురు, కొడుకు విషమంలో చదువులలో అసమానతలు తొలగాలని సూచించారు. జోన్ పరిధిలో అత్యంత కీలక విభాగాలలో మహిళలు సారథ్యం వహిస్తున్నారని, వైద్య విభాగం అధిపతిగా డాక్టర్. నిర్మల రాజారాం, రక్షణ విభాగానికి అరోమా సింగ్ ఠకూర్, ఆపరేషన్స్ విభాగం కె.పద్మజ సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. గర్భాశయ క్యాన్సర్‌పై డాక్టర్ మెహర్ లత పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా నివారణ, తీసుకోవలిసిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాల్వ శ్రీనివాస్, సీహెచ్ శంకర రావు, సామాజిక వేత్త కండవీటి సత్యవతి, ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ పా.సిద్ధార్థకటి, లాలాగూడ చీఫ్ వర్క్స్ మేనేజర్ సుమన, యూనియన్ ప్రతినిధులు జ్యోతి. పద్మజ, చింతకుంట రామకృష్ణ, ఉద్యోగులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే శ్రీగణేశ్



మహిళతో కలిసి స్టెప్పులేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేశ్

సికింద్రాబాద్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): మహిళా సాధికారతే ధ్యేయంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పని చేస్తోందని సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ అన్నారు. బాలంరాయి లీ ప్యాలెస్‌లో మంగళవారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. మహిళలు బాగుంటేనే కుటుంబం, రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ఎదిగేలా కృషి చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో లీ ప్యాలెస్ కళకళలాడింది. మహిళల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే శ్రీగణేశ్ స్టెప్పులు వేసి ఉత్సాహపరిచారు.

అంబేడ్కర్‌నగర్ బస్తీలో ఎమ్మెల్యే పర్యటన

బోయిన్‌పల్లి, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ నియోజకవర్గ అభివద్ధే లక్ష్యమని ఎమ్మెల్యే శ్రీగణేశ్ అన్నారు. మంగళవారం కంటోన్మెంట్ 6వ వార్డులోని అంబేడ్కర్‌నగర్ బస్తీలో ఎమ్మెల్యే శ్రీగణేశ్ పర్యటించి, స్థానికుల సమస్యలు తెలుసుకున్నారు. ఇండ్ల పట్టాలు, డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్ల ఏర్పాటు చేయలని స్థానికులు ఎమ్మెల్యేను కోరారు. అంబేడ్కర్‌నగర్ బస్తీ ఏ పోలీస్‌స్టేషన్ పరిధిలోకి వస్తుందన్న అంశంపై కొంత సందిగ్ధం నెలకొందని స్థానికులు ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ విషయమై ఎమ్మెల్యే వెంటనే ఏసీపీతో మాట్లాడి తక్షణమే సమస్యను పరిష్కరించాలని సూచించారు. డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్ల విషయమై సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు సైదులు, అజయ్‌కుమార్, బాలరాజుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో మహిళా దినోత్సవం



పారిశుధ్య మహిళా కార్మికులను సత్కరించిన బీజేపీ నాయకులు

బౌద్ధనగర్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి డివిజన్ మధురానగర్‌కాలనీ బీజేపీ కార్యాలయంలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా నాయకురాలు మేకల కీర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మహంకాళి సికింద్రాబాద్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అనిత, రాష్ట్ర నాయకురాలు లక్ష్మీపద్మజ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు ఆట, పాటల పోటీలను నిర్వహించారు. అనంతరం మహిళా పారిశుధ్య కార్మికులను వారు ఘనంగా సత్కారించారు. అనంతరం పలువురు మహిళలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అనుషా, నాగమల్లేశ్వరి, సరోజ, మంజుల, కళావతి, భానుమతి, సత్యవతి, నాగరాణి, సుధాశ్యామల, శ్రీదేవి, ప్రేమలత, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌పై ముళ్ల కంచె తొలిగింపు



ఫుట్‌పాత్‌పై ఏర్పాటు చేసిన ముళ్ల కంచె



ముళ్ల కంచె తొలిగింపు పనులను పరిశీలిస్తున్న ఏసీపీ శంకర్‌రాజు

ఫుట్‌పాత్ పైన మూత్ర విసర్జన చేస్తున్నారని ముళ్లకంచె ఏర్పాటు చేయడంతో పాదచారులు వాహనాల మధ్య నడుస్తూ ప్రమాదాలబారిన పడుతన్నారని మార్చి 9న 'ఆంధ్రజ్యోతి'లో 'మూత్రం చేస్తున్నారని మూసివేశారు' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజు మంగళవారం సిబ్బందితో ముళ్లకంచెను తొలిగింపజేసి, పాదచారులు సాఫీగా వెళ్లేలా ఏర్పాటు చేశారు. పక్కనే ఉన్న పబ్లిక్ టాయిలెట్‌లో మూత్ర విసర్జనకు ఉచితంగా అనుమతించాలని నిర్వాహకులకు ట్రాఫిక్ ఏసీపీ సూచించారు.

\- రెజిమెంటల్‌బజార్, మార్చి 11 (ఆంధ్రజ్యోతి)

మహిళ అదృశ్యం



సంధ్య

అడ్డగుట్ట, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): పనికి వెళ్లిన ఓ మహిళ అదృశ్యమైంది. తుకారాంగేట్ ఇన్‌స్పెక్టర్ శంకర్‌నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. అడ్డగుట్ట ప్రాంతానికి చెందిన దీపక్ భార్య సంధ్య(32) సఫిల్‌గూడలో ఇంటి పనిచేస్తుంది. ఈనెల 3న పనికని వెళ్లి రాత్రి వరకు ఇంటికి రాలేదు. ఆమె ఆచూకీ లభించకపోవడంతో అదే రోజు భర్త తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు మంగళవారం మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఫిర్యాదులను స్వీకరిస్తున్న చిన్నారెడ్డి

ప్రజావాణికి 337 ఫిర్యాదులు

బేగంపేట, మార్చి 11(ఆంధ్రజ్యోతి): ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణిలో 337 దరఖాస్తులు అందాయి. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు 60, విద్యుత్ శాఖకు 43, రెవెన్యూకు 39, ఇందిరమ్మ ఇళ్ల కోసం 129, ఇతర శాఖలకు సంబంధించి 66 అర్జీలు అందినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. ప్రజావాణి ఇన్‌చార్జి, ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పలు సమస్యలను అప్పటికప్పుడు పరిష్కరించారు.

ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం

● కాంగ్రెస్ నాయకురాలు కోట నీలిమ



సమావేశంలో పాల్గొన్న కోట నీలిమ, విశాల్ సుధాం, తదితరులు

బేగంపేట, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): ప్రతి వీధిలో లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు ఓల్డ్ కస్టమ్స్ బస్తీలో కబరిస్తాన్‌లో హైమాస్ట్ లైట్లు, బోరింగ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డా. కోట నీలిమ తెలిపారు. మంగళవారం బేగంపేట డివిజన్‌లోని పాటిగడ్డలో విశాల్ సుధాం ఆధ్వర్యంలో జరిగిన పార్టీ ప్రగతి సమీక్షా సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల సమస్యలను ఆమె దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. వేసవిలో నీటి కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎక్కడ తాగునీటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. బస్తీల్లో మరమ్మతులకు గురైన హ్యాండ్ బోర్‌లను రిపేరు చేయిస్తామని ఆమె పేర్కొన్నారు. ఓల్డ్ కస్టమ్స్ బస్తీ సమీపంలో ఉన్న కబరస్తాన్‌లో హైమాస్ట్ లైట్లు కావాలని పలువురు ఆమెను కోరడంతో వెంటనే ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు సలీంఖాన్, హనిఫ్‌ఖాన్, అభిషేక్, బబ్లూ, నవాజ్ పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ పంపిణీ



అడ్డగుట్ట ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న టెన్త్ విద్యార్థులకు మంగళవారం బెస్ట్ ఫౌండేషన్, హెల్పింగ్ ఫౌండేషన్‌ల ప్రతినిధులు డాక్టర్ రాజేందర్ విజయకుమార్ ఉచితంగా ఎగ్జామ్ కిట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రతినిధులు రామలీల, ప్రవీణ్‌కుమార్, టీచర్ విమల పాల్గొన్నారు.

\- అడ్డగుట్ట, మార్చి, 11(ఆంధ్రజ్యోతి)